# "ఆమె జీవితము"

రచన : సింగరాజు రామచంద్రమూర్తి

వచ్చినపని సవ్యంగా పూర్తయింది. తెల్లవారుఝామునబండికి వెళ్లిపోదామని నిశ్చయించుకున్నాను. లెక్కకి పాతికేళ్లువచ్చినా ఇల్లువదలి ఎక్కువకాలం ఉండనివాడినవటంవలన ఎప్పుడు తెల్లవారుతుందా అని తహతహగా వుంది. పోనీ సినిమాకి వెడదామంటే—టైము దాటిపోయింది. మాట్లాడకుండా పక్కమీద వాలి పేపరు చదువుకోసాగాను.

నిర్విణ్ణుడనయాను.

షిఫాన్ సిల్కుచీరకి, నీలం బ్లవుజుకి మధ్యగా చామనచాయ పొట్ట కనబడుతోంది. ముఖానికి కొంచెం యెక్కువ మోతాదులోనే కోటింగు, పెదిమలకి తమలపాకుల బాపతనుకుంటా ఎరుపు. మొత్తంమీద చెప్పాలంటే ఆకర్షణీయంగానే ఉందనక తప్పదు.

నేను ఆమెని నఖశిఖపర్యంతం పరీక్షిస్తుంటే ఆమె మాట్లాడకుండా పాల



గుమ్మం అవతల గాజులు గలగల్లాడాయి. చెవులు రిక్కించాను. తలుపు తట్టిన శబ్దమయింది. నాకు ఉత్కంఠ యెక్కువయింది. అటే చూస్తున్నాను. శబ్దంలేకుండా తలుపు తోసుకుని ఒకమ్మాయి లోపలికి అడుగుబెట్టింది.

గ్లాసు బల్లమీదపెట్టి తలవంచుకుని నిలబడింది. ఒక్క క్షణం ఆగి—

"కావాలన్నారుటగా!" అంది.

నా కర్థంకాలేదు.

"కావాలంటం ఏమిటి?" అన్నాను.

నావంక అదోలాచూసి సన్నగా నవ్వి "అయితే ఈ గదిలో కాదన్నమాట" అని గ్లాసు తీసుకుని ఎలా వచ్చిందో అలాగే వెళ్లిపోయింది.

"కలయో వైష్ణవమాయయో!" అన్నట్లుంది నా పరిస్థితి, కొంచెంసేపు తీవ్రముగా ఆలోచించాను ... మిస్టరీ విడిపోయింది! మనస్సుకి హుషారెక్కువయింది. గబగబా చొక్కా వేసుకుని మానేజరుగదికి వెళ్ళాను.

"ఏంకావాలి సార్" అనడిగాడు.

ఏం చెప్పాలో తెలియలేదు. గోళ్ళవంక చూస్తూ నిలబడ్డాను.

మా నేజరు అఖండుడు. "ఐసీ ఇప్పుడే పంపిస్తాను. మీరు వెళ్ళండి సార్!" అన్నాడు.

బ్రతుకు జీవుడా అనుకుని గదిలో కొచ్చిపడ్డాను. రాబోయే ఆమెకోసం ఒళ్లంతా కళ్ళుచేసుకుని నిరీక్షిస్తున్నాను. ఎంతకాకపోయినా బ్రహ్మచారిని! ఎక్కువసేపు బాధపడవలసిన అవుసరం లేకపోయింది. తలుపుమీద బెదురుగాకొట్టిన చప్పుడు వినగానే "లోపలికి రావచ్చు" అన్నాను. ఒచ్చినమనిషి చాలా బాగుందని చెప్పాలి. ఇంతవరకూ అటువంటమ్మాయిని చూడలేదనటం అతిశయోక్తిగావుందేమో కాని నేను చూసిన అందమయిన అమ్మాయిల్లో ఆమె ఒకతి అనటంమట్టుకు అసందర్భంకాదు.

"కూర్చో" అన్నాను ఇంకా నిలబడే ఉండటంచూసి.

ఎక్కడ కూర్చోవాలో అన్నట్టు బెదురుతూ చూసి బల్లమీద ఒదిగికూర్చుంది. అంత అందమయిన వ్యక్తి ఈ వృత్తిలోకి దిగిందంటే జాలివేసింది.

"నువ్వు చేస్తున్నపని నీచంకాదూ!" అప్రయత్నంగానే అనేసి తర్వాత బాధపడ్డాను.

దెబ్బతిన్నదానిలా ఉలిక్కిపడింది. బహుశ ఇటువంటి మాటలు వినటం ఆమెకిదే మొదలేమో!

"చేస్తున్నది నేనొక్కదాన్నేకాదుగా" సూటిగా గుండెల్లో గుచ్చుకునేట్లంది.

నాజాలి కోపంగా మారి "ఈ వృత్తి చాలా గౌరవప్రదమైనదనుకుంటున్నావులా వుంది! నిన్ను నువ్వు సమర్థించుకున్నా నీకొచ్చేలాభంలేదు. అడ్డమైనవాళ్లకి శరీరం తాకట్టుపెట్టి సంపాదించిన డబ్బుతో జీవితంగడపటంకన్న చావటం ఉత్తమం అనుకుంటా" అని అనేశాను.

మాట్లాడకుండా తల వంచుకుంది. కొంతసేపు నా తెలివికి నేనే మురిసిపోయాను. తీరా ఆమెవంక కాసేపు చూశానుగాని నేనామెని ఎంతగా బాధపెట్టిందీ గ్రహించలేకపోయాను.

కళ్ళనుంచి నున్నటి బుగ్గలమీదుగా జారి వక్షస్థలాన్ని తడుపుతున్నాయి కన్నీళ్ళు.

"అయామ్‌సారీ! పొరపాటున కోపములో అనేశాను...ఎవరి వృత్తి వారికి గొప్పదీ. ఇంకోరు నిందించటం తప్పు."

ఆమె కళ్లు తుడుచుకుని "మీరన్న దాంట్లో రవంతకూడా తప్పులేదు. నాకూ నా బ్రతుకంటే రోతే! కానీ పరిస్థితుల ప్రాబల్యంవలన ఇలాపతనమయ్యాను"

నాలో కుతూహలం హెచ్చింది. పైగా చాలాకథల్లో వ్యభిచారిణులచేత కథలు చెప్పించటం పరిపాటి. అందువలన ఆమెకికూడా కథ ఉంటే విందామనిపించింది.

"వినటంలో తప్పులేకపోతే నిన్ను గురించి వివరంగా తెలుసుకునేందుకు కోరికగా వుంది నాకు" అన్నాను.

"మీరు కులాసాగా గడుపుదామనుకున్నకాలం పాడుచేయటం నాకిష్టంలేదు. పైగా మీరివ్వవలసిన డబ్బు ఎటూ యివ్వక తప్పదు ... ఇంతవరకు నా జీవితంలోకి తొంగిచూద్దామన్న సదుద్దేశం ఎవరికీ కలగలేదు. ఎంతసేపు డబ్బు యిస్తున్నారు కాబట్టి పొందకలిగినంత అనందం నానుంచి పొందాలన్న కోరికతప్ప ... ఓపికుంటే నే చెప్పేది వినండి. ఎప్పుడాపేయమంటే అప్పుడే ఆపేస్తాను.

నేనూ ఒకప్పుడు పరువుగా బ్రతికిన దాన్నేనని చెబితే మీ కాశ్చర్యం కలగొచ్చు. మా ఆయన మిలిటరీలో పని చేసేవాడు. పరువుగల కుటుంబంమాది. ఆయన ఉద్యోగంకూడా ఏమంత హీనమయినదికాదు. వచ్చే డబ్బు మాకు పుష్కలంగా సరిపోగా ఇంతోఅంతో నిలవేశాము కూడా.

కానీ ఆయనకి పదవీ వ్యామోహం జాస్తి. అహర్నిశలు ఆ కలలు కనడంతోనే సరిపోయేది.

"మనకున్నది మనకిచాలు. ఎందుకు లేనిదానికోసం పాకులాడుతారు" అని మందలించేదాన్ని.

"నీకు తెలియదు శైలజా! ప్రస్తుతం మనవి రెండు పొట్టలే. కాని ఎల్లకాలం ఇలా వుండాలని నాఉద్దేశంకాదు. అందువలన మనం సాధ్యమయినంతవరకు పైకి ప్రాకేందుకు ప్రయత్నించాలి" అంటుండేవారు.

వినిపించుకోనట్టు ఊరుకునేదాన్ని.

చివరికి ఆయనకిదొక మనోవ్యాధిగా పరిణమించింది. తన ఆలోచనలు మట్టుకు నాకేనాడు చెప్పేవారుకాదు.

ఒకనాడు—

"శైలజా ఈరోజు మా ఆఫీసరు భోజనానికి వొస్తాడు. ఆయనఫామిలిని పుట్టింటికి పంపించాడు. కాబట్టి నువ్వు వంట బాగా చేయాలి. అంతకన్న ముఖ్యంగా బాగా అలంకరించుకోవాలి!" అన్నారు.

నాకు కష్టంతోచింది "అలంకరించుకోవటం దేనికి" అని. అయినా మాట్లాడలేదు.

ఆఫీసరుగారు వచ్చినప్పటినుంచి, ఆయనకళ్ళు నామీదనే ఉండటం నాకు ఖంగారు కలిగించింది. అన్నం వడ్డిస్తుంటే మాట్లాడకుండా నా ముఖంలోకి చూస్తూ కూర్చునేవాడు. నా పమిట ఎక్కడ తొలిగితే ఆయనకళ్ళు అక్కడ సాధ్యమయినంత తీక్షణంగా చూసేవి.

నిజంగా నాకు చాలా కష్టంతోచింది. ఆఫీసరన్న ఉద్దేశంతో ఊరుకున్నానుగాని లేకుంటే తగినవిధంగా బుద్ధిచెప్పి వుండేదాన్ని.

ఆయన ఇంట్లో ఉన్నంతసేపూ నాకు ముళ్ళమీదే ఉన్నట్లుంది. పైగా కాస్త కాస్త వడ్డించుకుని మాటిమాటికీ నన్ను పిలవటంతో ఆయన ఉన్నంతసేపూ ఆయనకి కనబడక తప్పలేదు.

చివరికి వెడుతూ "నీ వైఫ్ చాలా బాగుందోయ్ అదే బాగా చేసిందోయ్" అంటూ వెళ్లిపోయాడు.

మావారితో నిష్కర్షగా చెప్పేశాను. ఇటువంటివాళ్లని గుమ్మంలోకి రానిచ్చారంటే మర్యాద దక్కదన్నాను.

ఆయన నవ్వి ఊరుకున్నారు.

కొన్ని రోజులు గడిచాయి. ఒక సాయంత్రం మావారు సుడిగాలిలా యింటికొచ్చారు.

సినిమాకిగాని తీసుకువెడతారేమోనని ఆశపడ్డాను.

"శైలజా! ఈరోజు మా ఆఫీసరు భార్య వొచ్చింది. నువ్వు వంటచేసి తనకి పెట్టటం చెప్పి చాలా మంచిదా అమ్మాయి బాగా మర్యాదచేసింది" అని చెప్పాడుట. నిన్ను చూడాలి అని

యిదయిపోతోంది. వెంటనే బయలుదేరు అప్సరసలా తయారై నాపరువు నిలపాలి సుమా!” అన్నారు.

పెద్దవాళ్ళని చూద్దామన్నా, మాట్లాడదామన్నా నాకు తగని భయం. కాని ఆమె స్వయంగా ఖబురంపితే వెళ్ళక పోవటం మర్యాద లక్షణంకాదు. పైగా కారుకూడా పంపారు

సాధ్యమయినంత మంచి బట్టలు కట్టుకుని నాకున్నంతలో అందంగా తయారయాను.

“నిజంగా నువ్వు శాపవశాన ఇక్కడ పుట్టిన అప్సరసవి సుమా” అని మా వారంటుంటే ఎక్కడలేని సిగ్గువచ్చింది.

కొంతసేపటికి తెలివితెచ్చుకొని నన్ను తీసుకెళ్లి కారులో కూర్చోపెట్టారాయన.

ఆఫీసరుగారి యింటిముందాగింది కారు.

“నువ్వుదిగి లోపలికివెళ్ళు శైలజా! నాకు ఆఫీసులో కొంచెం పనుంది” అని వెనక్కి తిరిగి చూడకుండా వెళ్లిపోయారు.

బిక్కు బిక్కు మంటూ లోపలికి వెళ్ళాను.

హాలులో ఆయన కూర్చుని స్పెన్సర్ సిగర్ తాగుతున్నారు. నన్ను చూసి నోట్లోంచి సిగర్ తీయకుండానే గది వైపుకు తలతో చూపించారు.

ఆవిడక్కడున్నది కాబోలునని గదిలోకి వెళ్ళాను. గది ఖాళీగావుంది. నా కాశ్చర్యంవేసింది. ఇంట్లోకి వెళ్లిందేమో చూద్దామని తిరిగాను. ఆఫీసరుగారు లోపలికొచ్చి తలుపుకి గడియవేసి నిలబడ్డారు. నాకు ముచ్చెమటలుపోశాయి మాట పెగల్లేదు. నన్ను దగ్గిరకు తీసుకుని బలంగా అదుముకున్నాడాయన. “వెళ్లనివ్వండి అటువంటిదాన్ని కాను ఆవిడగారికోసం”అంటూ అరవసాగాను.

కాని సముద్రఘోష!

“అమ్మగారు పిలిచారని చెప్పాడా! ఘట్టివాడే. అసలు నిన్ననే పంపిస్తానన్నాడు” అంటూ నన్ను మరీ దగ్గరకు లాక్కుంటున్నాడు

నిర్విణ్ణురాలి నయాను. ఆయన స్వయంగా నన్ను ఈయన దగ్గరకు పంపించారనటంతోనే నా ప్రతిఘటన ఎంత వ్యర్థమో గ్రహించాను. కోరికోరి భార్యని పరపురుషుడి దగ్గరకు భర్తే పంపితే భార్యకి ఇంక రక్షణ ఎక్కడ? కంచె చేనుమేస్తే కాపు గోలపెట్టినా లాభం వుండదు!

నా రక్తం పిండుతున్నట్టుగా నన్ను అదుముకుంటున్నాడు. అచేతనంగా వుండిపోయాను. ఎత్తుకెళ్ళి మంచం మీద పడేశాడు.

సగం చచ్చిన నా శరీరాన్ని ఆఫీసరుగారు కారులో యింటికిచేర్చాడు. రాత్రి పొద్దుపోయాక మా ఆయన వొచ్చాడు. కాని సిగ్గుపడి కాబోలు నాతో మాట్లాడ లేదు.

ఇది జరిగిన వారం తిరక్కుండానే మావారికి ప్రమోషన్ వచ్చింది. ఒచ్చి సంతోషంతో చెప్పారు! నవ్వి ఊరుకున్నాను. ప్రమోషన్ సంపాయించిందెవరు? నా శరీరం.

అక్కడితో ఆయన తృప్తిపడ్డా సరిపోయేది. కాని ఆయన చాలా అల్ప బుద్ధి. తన ఉద్యోగంలో ఉన్నతినే కోరాడు గాని సంసారంలో పతనాన్ని గ్రహించలేకపోయాడు.

ఈసారి ఇంకోరి దగ్గరకు పంపాడాయన. నే నెక్కువ ప్రతిఘటించ లేదు. ఒకసారి కుక్క ముట్టుకున్న కూటిని ఇంకెన్నిసార్లు ముట్టుకుంటే మట్టుకు పోయిందేముంది.

కాలక్రమేణా మా ఆయన ఆఫీసరయారు. కాని నాకాయన బలవంతాన నేర్పినదిమట్టుకు నేను వొదులుకోలేక పోయాను.

ఆయనక్రింది ఉద్యోగస్తులను చేరదీశాను. మొదట చూడనట్టు ఊరుకున్నా ఆయన ఆఫీసరుదర్జాకి ఇది తగదనిపించింది కాబోలు నన్ను మందలించటం మొదలుపెట్టాడు.

నేను నవ్వి ఊరుకునేదాన్ని. ఒకరోజున మా యిద్దరికి ఘర్షణ తీరస్థాయిని అందుకుంది.

“నన్ని రకంగా వక్రమార్గంలోకి దింపింది నువ్వు. నా పతనానికి కారణం నువ్వు” అన్నాను.

ఆయన మండిపడ్డారు. “ఏదో ఈ హోదాలోకి వచ్చేందుకు అలా చేశాం. ఇప్పుడు నువ్వు ఈ పనిచేస్తుంటే నాకెంత తలవంపులు?” అన్నా డాయన. నా కసహ్యంవేసింది “ఇదివరకు ఈ అభిమానం ఏమయిందో?”

“నాకు మాటలనవసరం. నువ్వు ఇలాచేయటం నా కిష్టంలేదు” అన్నారాయన.

అయనంటే నాలోని ద్వేషం మహా వృక్షంగా పెరిగింది. చివరికి ఒకతన్ని తీసుకుని లేచివచ్చాను. అతనుకూడా కొన్నిరోజుల అనుభవంతో ముఖంమొత్తి నన్ను వదిలించుకున్నాడు.

ఇందాక మీరేదో అన్నారే! ఇప్పుడు చెప్పండి నా పతనానికి కారకు లెవరు? మొదట్నించీ ఆయనకోసం సర్వస్వం త్యజించిననేనా — లేకపోతే తన పదవి కోసం నాశరీరాన్ని వాడుకున్న ఆయనా! మాట్లాడరేం?

ఇలా వుంటాయి మా పతనగాథలు. నన్నేకాదు—నా వృత్తిలోవున్న ఎవరిని కదిపినా కడివెడు కన్నీళ్ళు నిండిన కష్టగాథ అని కాసేపాగి “మీరేదో కులాసాకోసం నన్ను పిలిపిస్తే మీకాలం పాడుచేశాను నా కథతో రండి”అంటూ మంచంకేసి నడిచింది.

ఆమె చెప్పినదంతా విన్నాక ఆమె మీద ఎక్కడలేని జాలి కలిగింది.

“లేదు శైలజా! అసలు నే నా ఉద్దేశ్యంతో పిలవలేదు. ఇటువంటి కష్ట

మయినకథ వినాలనే నాకోరిక కూడా" అని జేబులోంచి రెండు పదులు తీసి "ఇవిఉంచు శైలజా! ఈ కాస్తడబ్బుతో నువ్వు జీవితాంతం నీతిగా బ్రతకగలవని కాదు. కాని అలా బ్రతికేందుకు ఇది నాంది అనుకో. అలా బ్రతికేందుకు ప్రయత్నించు. నీ నవ్యజీవితాని కీనాడే నాంది పలుకు. ఇక వెళ్లిరా" అన్నాను.

ఆమె అశ్రుపూరితనయనాలు కృతజ్ఞతతో మెరిశాయి.

"మీఋణం తీర్చుకోలేకపోయాను" అని చేతులు జోడించి బయటకు వెళ్ళిపోయింది.

నాకు రేడియో వాళ్లిచ్చిన డబ్బులో ఇరవయి ఆమెకిచ్చినందుకు నాకు బాధ కలగలేదు. కాని మర్నాడు మానేజరుకి పదిహేను యివ్వవలసి వుంటుందన్నందుకు బాధపడ్డాను.

ఆమె మారినా మారకపోయినా ఒక పతితని జాగృదవస్థలోకి తీసుకొచ్చాను. అదేచాలు అనుకుంటూ నిద్రపోయాను.

* * *

పొద్దున్న హొటలుకుర్రాడు లేపేదాకా మెలుకువ రాలేదు. కాఫీ, టిఫిన్ బల్లమీదపెట్టి ఇంకా ఎందుకో నిలబడ్డాడు.

"ఏమన్నా చెప్పాలా?" అన్నాను.

"మేనేజర్‌గారు డబ్బు పట్టుకురమ్మన్నారండి" అన్నాడు. మూడు అయిదు రూపాయలనోట్లు వాడిచేతిలో పెట్టాను.

"సార్!" అన్నాడు సందేహంతో.

"ఇంకెంత?"

"అదికాదుసార్, పదిహేను రూపాయలకి పిలిపించి, వెంటనే పంపించేశారేమండి రాత్రి దాన్ని అన్నాడు.

నాకు నవ్వొచ్చింది ఏం చెప్పను ?

"మీక్కూడా ఏవన్నా కథ చెప్పిందా సార్?"

ఆశ్చర్యంవేసింది "అలా అడిగారెందుకు?" అన్నాను.

"అది టక్కరిదండి. పిలిచిన ప్రతివారికి ఏడుస్తు ఒకకథ చెప్తుతుందండి వాళ్ళు మనసుకరిగి ఏదో కొంత చేతిలో పెట్టి బయటికిపంపించేస్తారండి. అసలు దానివృత్తి పెద్దయినప్పటినుంచీ ఇదేనండి. వీళ్ళమ్మని మానేజరుగారుంచుకున్నారు. ప్రస్తుతం ఇదికూడా ఆయన ప్రాపకంలోనే వుందండి. ఇలా ప్రతిరాత్రి తోచినకథ చెప్పి చేతికి చిక్కకుండా డబ్బు సంపాయిస్తుంది. తరువాత యిద్దరూ కలిసి ఖుషీగా వుంటారండి" లెక్చరుకొట్టి వెళ్ళిపోయాడు.

తెల్లబోయాను. ఎంత నాటకం ఆడింది! ముప్పయి అయిదు రూపాయలు! సామాను తీసుకుని బయటకు పోతూంటే మానేజరు బల్లమీద మోచేతులుపెట్టి వాడితో మాట్లాడుతోంది. నన్నుచూసి గబుక్కున తల వంచుకుంది. మాట్లాడకుండా వెళ్లిపోయాను డబ్బుకట్టేసి. ★


# సిప్పిలినో

దీని సేవవలన తీరునట్టి వ్యాధులు: మేహ పొడలు, మేహ వ్రణం, మేహ వాయువు, మేహ జ్వరం, నలుపు, తెలుపు, ఎరుపు, మేహములు, గ్రంధి, తీట, గుంటపుండ్లు, నయముకాని వ్రణములు, కంఠమాల, తొడలో కలుగునట్టి అరటి పూవువంటి గడ్డలు, తామర, తిమ్మిర వాయువు, మేహ పగుళ్లు, శుక్లమూత్రము, మధుమేహము ఇటువంటి సకల వ్యాధులను గ్యారంటీగా గుణపరచును. స్త్రీ పురుషులు వాడవచ్చును.

20 పూటలమందు రూ. 3=50 న.పై.

ధనలక్ష్మి అండ్ కో.,

త. పె. నం. 1376, మద్రాసు-1.


# అలవాట్లో పొరపాటు

★

రచన: టి. వి. ఎన్.

ఆవేళ సత్యనారాయణ టాకీస్‌లో "నాగుల చవితి" ఆడుతుంది. నేను నా ఫ్రెండు ప్రసాద్ మొదటి షోకి వెళ్లాం. మేము హాల్లో ప్రవేశించేటప్పటికి ఆట బిగిన్ చేసేసారు. ప్రసాద్ నేరుగావెళ్ళి ఆడవాళ్ళ సీట్లకు ప్రక్కగా కూర్చున్నా డలవాటు ప్రకారం. నేనా ప్రక్క సీట్లో కూర్చొని సినిమా చూస్తున్నాను ఉన్నట్టుండి ప్రసాద్ నా తొడ గిల్లి "ఒరే విశ్వం! ఆ అమ్మాయిని చూడ్రా ఎంతఅందంగావుందో! భూలోక రంభరా!" అన్నాడు కవిత్వ ధోరణిలో. నే నటు చూసాను. మా కొక మూడు గజాల దూరంలో ఒక అమ్మాయి కూర్చొనుంది. చీకట్లో మొగం సరిగ్గా కనుపించక పోయినా, చాలా అందంగా ఉంది. ఇంక మనవాడు సినిమా చూడలేదంటే నమ్మండి. ఆ అమ్మాయిని వర్ణించటం మొదలు పెట్టాడు. ఆ అమ్మాయిని కౌగలించుకుంటే స్వర్గసుఖాలనుభవించినట్టేననిన్నీ, ఆ రోజా పెదవులుపై ముద్దు పెట్టుకోని జన్మ వృథాఅనిన్నీ, ఆ అమ్మాయి వెనకాలే వెళ్లి వాళ్ళ యిల్లు తెలుసుకొని పరిచయం సంపాదించవలెననిన్నీ, ఇంక ఏవేవో చెప్పుకు పోతున్నాడు. ఇంతలో లైట్లు వేసారు. ఆ అమ్మాయి మొహం మా సీట్లవైపు త్రిప్పింది. ప్రసాద్‌చూసి

"ఆ!" అని నోరు తెరిచాడు. నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను. ప్రసాదలాగే తల వంచి కూర్చున్నాడాఖరు వరకు. అప్పటినుండి యింకెప్పుడు సినిమాకు వెళ్లినా ఆడవాళ్ళ సీట్ల వైపు పొరపాటైన్నా చూడడంటే నమ్మండి! ఇంతకీ ఆ అమ్మాయి ఎవరను కున్నారు? ప్రసాద్ చెల్లెలు "శారద." ★